విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
ఆదివారం 08 - 12 - 2024

# మండల వ్యాప్తంగా మెగా పేరెంట్స్ డే నిర్వహించిన ప్రభుత్వ అధికారులు









కూడేరు, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కార్యక్రమాలను శనివారం రోజున పర్యవేక్షించారు. అలాగే మండల వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలోను అలాగే మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలల ఆయా పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని స్కూల్ కమిటీ చైర్మన్ల తో మరియు గ్రామ పెద్దలతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని తల్లిదండ్రులు స్కూల్ కమిటీ చైర్మన్లు గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు చోళసముద్రం ప్రాథమిక పాఠశాలలో మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కడదరగుంట ప్రాథమిక పాఠశాలలో హెడ్ మాస్టర్ రామకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ పాఠశాల యెక్క అభివృద్ధి కార్యక్రమాలు వివిధ అంశాలపై ప్రస్తావించారు. అలాగే కొర్రకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, స్కూల్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు గాయత్రి, పాఠశాల యెక్క సమిష్టి బాధ్యత వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమములో విద్యార్థిని తల్లిదండ్రుల, ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న విద్యార్థి,విద్యార్థిని తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యారంగం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ప్రతి పాఠశాలలోనూ నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఎందుకు మనము నిర్వహిస్తాన్నము అనే వాటిపై అందులోని వివిధ అంశాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యా రంగమైన, వ్యవసాయ రంగమైన, కార్మిక రంగమైన ఏ రంగమైన అభివృద్ధి చెందాలంటే ఒక్కరే అనుకుంటే మాత్రం అభివృద్ధి జరగదు. సాధారణంగా ఒక పాఠశాలను తీసుకుంటే ఒక్క ఉపాధ్యాయుని వల్ల అభివృద్ధి జరగదు. పాఠశాలలో ఉన్నటువంటి ప్రతి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పిల్లలు పిల్లలు లేక తల్లిదండ్రులు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ఎప్పుడైతే అందరూ సహకారం ఉంటుందో అప్పుడే అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంటుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసాత్మకంగా ప్రతి పాఠశాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ పాఠశాలలు అభివృద్ధి లక్ష్యంగా మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ఎందుకు నిర్వహించుకోవాలంటే విద్య హక్కు చట్టం 2009లో కేంద్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు ప్రతి విద్యార్థి, విద్యార్థిని కూడా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలి. విద్యావంతుల కావాలనేది ప్రభుత్వ యొక్క లక్ష్యం ఈ విద్యా హక్కు చట్టంలో సమాజ భాగస్వామ్యాన్ని (సాహాకారన్ని) పాఠశాలకు అనుసంధానం చేసినట్లయితే పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులకి అలాగే విద్యార్థులయొక్క తల్లిదండ్రులకు,పాఠశాలకి సమిష్టి బాధ్యత గా అభివృద్ధి లక్ష్యంగా సహాయ సహకారాలు అందించినట్లయితే ఈ పాఠశాలలు యొక్క విద్యా వ్యవస్థ కూడా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతోనే ఈ మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా స్థానికంగా ఉన్నటువంటి గ్రామ పెద్దలు, చదువుకున్నవారు విద్యార్థులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు, అందరూ కలిసికట్టుగా స్వార్థం లేని సహాయ సహకారాలు అందిస్తూ కలిసికట్టుగా పని చేస్తామో అప్పుడే పాఠశాల కూడా అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ప్రస్తుత సంవత్సరం ఆగస్టు 15 న ప్రధానమంత్రి వికసితభారత్ అనే కార్యక్రమం ద్వారా భారతదేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని ధ్యేయంతోని మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలలను అభివృద్ధి లక్ష్యంగా అందరు సహాయ సహకారాలు ఎంతో అవసరమని మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పాఠశాలల యొక్క అభివృద్ధి విషయాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, మరియు డిప్యూటీ తాసిల్దార్ సూర్య యాదవ్,ఎంపీడీవో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాలకు హాజరయ్యారు. అదేవిధంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, కేజీబీవీ ప్రిన్సిపాల్, చైర్మన్ పరందామ, కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శ్రీదేవి, స్కూల్ చైర్మన్ రాము, ఉపాధ్యాయులు వీరనారాయణ స్వామి, కొర్రకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ గాయత్రి, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, చోళ సముద్రం ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్, సర్పంచ్ వడ్డే రమాదేవి, తెదేపా మండల కన్వీనర్ మురళి, ఆయ పాఠశాలల చైర్మన్లు, మరియు కడదరగుంట ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్, ఓం ప్రకాష్ ,హెడ్మాస్టర్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సుశీలమ్మ, చంద్రమోహన్, తిమ్మప్ప, తెదేపా నాయకులు గంటముక్కల రమేష్, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండా లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం




అనంతపురం, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
ఈరోజు ఆర్డిఓ ఆఫీస్ నందు రెవెన్యూ డివిజనల్ అధికారి గారి ఛాంబర్ నందు గర్భస్థ పిండా లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం ఆర్డిఓ కేశవ నాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ,

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని అనంతపురం డివిజన్ నందు పగడ్బందీగా అములు పరచాలని, ఏ స్కానింగ్ సెంటర్ నందు కూడా సెక్స్ డిటెక్షన్ అన్నది జరగకుండా నిఘా ఉంచాలని ఎక్కడైనా సెక్స్ డిటెక్షన్ జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సెక్స్ డిటెక్షన్ చేసినటువంటి వైద్యులు యొక్క అర్హత పత్రాలను రద్దు చేయడం జరుగుతుందని అలాగే అలాగే స్కానింగ్ సెంటర్ ను మూసి వేయడం జరుగుతుందని తెలియజేశారు. వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను గురించి అవగాహన కలిగించాలని ముఖ్యంగా రైల్వే స్టేషన్స్, ఆర్టిసి బస్టాండ్లు మొదలగు ప్రాంతాల్లో హోర్డింగ్స్ ద్వారా అవగాహన కలిగించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డాక్టర్ వి సుజాత, సభ్యులు చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవికుమార్ గైనకాలజీ విభాగం డాక్టర్ నివేదిత,పేథాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్ లక్ష్మి,, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ ఫయాజ్,ఆర్ డి టి సంస్థ డాక్టర్ దుర్గేష్,రెడ్స్ సంస్థ భానుజా, హెడ్స్ సంస్థ రామ్మోహన్, డెమో త్యాగరాజు, గంగాధర్ లీగల్ అడ్వైజర్ ఆశా రాణి మొదలగు వారు పాల్గొన్నారు

## "మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్" కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రిగా శ్రీ నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి నిర్వహిస్తున్న తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సమావేశాలలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం శింగనమల నియోజకవర్గంలో, బుక్కరాయసముద్రం మండలం, సిద్దారాంపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "మెగా పేరెంట్స్–టీచర్ మీటింగ్" కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు."డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకం కింద విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ భావిభారత పౌరులైన విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేస్తూ,విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు,టీచర్లతో పాటు తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరమని పేర్కొన్నారు.టీచర్లు విద్యను బోధించి,విద్యాబుద్ధులు నేర్పిస్తారని,పిల్లలు సమాజం పట్ల క్రమశిక్షణతో మెలిగేందుకు తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు.మొక్కయి వంగానిది మానై వంగున .... అనే మహనీయులు మాటలను గుర్తు చేశారు.

రాష్ట్రంలోని ప్రతి పాఠశాల అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ తల్లిదండ్రులు ను భాగస్వాములను చేస్తూ, సమావేశం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.

పాఠశాల ల్లో మౌలిక వసతులు – విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రణాళికలు ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిపారు. ఇక నుంచి తల్లిదండ్రులు–టీచర్ల భాగస్వామ్యం తోనే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థులను వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించాలి...



అనంతపురం, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
రాష్ట్రవ్యాప్తంగా వేలాది పాఠశాలలు, అనంతపురం జిల్లాలో 1740 పాఠశాలలో ఒకేరోజు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి విజయవంతం చేయడాన్ని ఏ ఐ ఎస్ బి పూర్తిగా స్వాగతిస్తోందని జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి అన్నారు. హై స్కూల్ స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్లస్ టు జూనియర్ ఇంటర్ విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించినప్పుడే విద్యావ్యవస్థ పూర్తిగా గాడిన పడేందుకు ఆస్కారం ఉంటుందని పృథ్వి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనియర్ కళాశాల స్థాయిలో అనేక సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధి ఎంతో అవసరమన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఈ శాఖను చాలెంజ్ గా తీసుకున్నానని పలు సందర్భాల్లో చెప్పిన నేపథ్యంలో జూనియర్ విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మిడ్ డే మిల్స్ మొదలు జూనియర్ లెక్చరర్స్ పోస్టుల భర్తీ వరకు నెలకొన్న అనేక సమస్యలను ఆయన పరిష్కరించాలని పాపిరెడ్డిపల్లి పృథ్వి డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు తీసుకునే ప్రతి ఒక్క చర్యకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని.. అదే సందర్భంలో ప్రకటనలకు మాత్రమే పరిమితమై చిత్తశుద్ధిని చూపకపోతే విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామని పృథ్వి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు మహేంద్ర, సునీల్ తదితరులు పాల్గొన్నారు...

## కోన ఉప్పలపాడు పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



యాడికి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని కోనఉప్పలపాడు పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని మన యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నదని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఈ సమావేశం దోహదపడుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కువగా మధ్యతరగతి వారే ఉంటారని వారు వారి యొక్క పని ఒత్తిడి వలన పిల్లలకు సరిగా సమయం కేటాయించలేకపోతుంటారని ఇలాంటి సమావేశాలు జరిగినప్పుడు కచ్చితంగా హాజరు కావాలన్నారు, మీ పిల్లలు ఎలా చదువుతున్నారు అన్నది ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి ఉపాధ్యాయుడు కూడా పిల్లల చదువు గురించి తల్లిదండ్రులకు తెలియ చేయవలసిన బాధ్యత ఉందన్నారు, చదువులో వెనుకబడిన లేదా విద్యార్థుల ప్రవర్తన సరిగా లేకపోయినా తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారికే రామలక్ష్మి, పాఠశాల సిబ్బంది, మారికే రామాంజనేయులు, రామకృష్ణ, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## యాడికిలో 16.5 తులాల బంగారం చోరీ

యాడికి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని కమ్మ వీధిలో 16.5 తులాల బంగారం చోరీ అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భాధితుడు మినుమనూరు వెంకటశివ తెలిపిన వివరాల మేరకు వెంకటశివ భార్యతో కలిసి ఈ నెల 01న ఇంటికి తాళాలు వేసి మంత్రాలయం వెళ్ళాడు. 03వ తేదీ తిరిగి వచ్చాడు. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత ఇంటిలోని బీరువాలో చూడగా బంగారు ఆభరణాలు చోరీ అయినట్లు గుర్తించారు. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు భాధితుడు తెలిపారు. చోరీ జరిగిన ప్రాంతాన్ని పోలీసులు వచ్చి పరిశీలించారు. చోరీ అయిన బంగారు ఆభరణాల విలువ సుమారు 12లక్షల రూపాయలు ఉంటుందని భాధితుడు తెలిపారు.

AP 4PG 08 12 2024 SUNDAY qxp_Layout 1 07-12-2024 11:31 PM Page 2



## శ్రీ ఆంజనేయ స్వామి గ్రామోత్సవంలో పాల్గొన్న టిడిపి నాయకులు



యాడికి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని చింత వనం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి మాలదారులు గ్రామోత్సవాన్ని నిర్వహించారు. టిడిపి నాయకుడు బొట్టు శేఖర్ ఆహ్వానం మేరకు ఈ గ్రామోత్సవానికి యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మాలదారుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు



యాడికి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తాడపత్రి నియోజకవర్గము కో ఇన్చార్జ్ ఎంపీ పుల్లయ్య ఆధ్వర్యంలో యాడికి మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని యాడికి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు జి నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ యొక్క విధివిధానాల గురించి వివరిస్తూ, యాక్టివ్ గా పని చేసే వారిని కమిటీలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్సీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు, యాడికి మండలంలోని తూట్రాళ్లపల్లి, పచ్చారుమేకలపల్లి, పెద్దపేట గ్రామాలలో కూడా నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాడికి మండల ఉపాధ్యక్షులు సూర్యుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు జి కుల్లాయప్ప, జి రామాంజనేయులు, పులి ఓబులేసు, పులి గంగాధర్, శివ, రంగస్వామి, బాలరాజు, లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, శివ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## చదువు అనేది అన్నిటికన్నా పెద్ద ఆస్తి - సర్పంచ్ దేగల లలితమ్మ



శింగనమల, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గుమ్మేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దేగల లలితమ్మ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగలకృష్ణమూర్తి హాజరయ్యారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీ పిల్లలతో మన పాఠశాల ఆవరణలో ఆనందంగా గడుపుతూ, వారి విద్యా వికాసం, వివిధ అంశాలలో వారి అభివృద్ధిని ఉపాధ్యాయులతో చర్చించటానికి ఇది మంచి వేదిక అని అన్నారు. పిల్లలు బాగా చదువుకుని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, పిల్లలు మంచి ఉన్నతమైన స్థానాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లలు బాగా చదువుకునేలా అటు టీచర్లు, ఇటు తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ఆచారి ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి కులశేఖర్ రెడ్డి నాగేశ్వరరావు రవి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ కార్యక్రమం పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

మడకశిర మండలం బుల్లాసముద్రం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్స్, మీటింగ్ కార్యక్రమం పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మరియు నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రిగా శ్రీ నారా లోకేష్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి నిర్వహిస్తున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. బుల్లాసముద్రం జెడ్. పి హై స్కూల్ లో జిల్లా లో ఎక్కడ లేనవిదంగా ఆడపిల్లలకు రెస్ట్ రూమ్ ని ప్రారంభించారు. అదేవిదంగా విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గారు, హెడ్ మాస్టర్ విశ్వనాధ్ స్వామి, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు : జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ కరూర్ శివ..



పామిడి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా జరిగే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 6,7 వార్డ్ ప్రభుత్వ పాఠశాల నందు ఉపాధ్యాయుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ కరూర్ శివ శంకర మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన పద్ధతిలో చదువుకొని ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడానికి తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని హాజరైన తల్లితండ్రులకు సూచించారు. అంతేకాకుండా స్వామి వివేకానంద లాంటి మహోన్నతలను మరియు స్వతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణతో మెలగాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ కరూర్ శివశంకర్, డీలర్ జాఫర్, వెంకట, ప్రభాకర్ రెడ్డి, నాగేంద్ర, రాము, దుర్గ స్కూల్ కమిటీ చైర్మన్ హైస్ మరియు పేరెంట్స్ టీడీపీ నాయకులు ఉపాధ్యాయులు కార్యక్రమం జయప్రదం చేశారు..

## పాఠశాలల్లో అందరి భాగస్వామ్యం ఉండాలి





యాడికి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు దారి చూపే పాఠశాలల్లో అందరి భాగస్వామ్యం ఉంటే ఆ పాఠశాల అభివృద్ధి చెందుతుందని జిల్లా తెలుగు యువత కార్యదర్శి పరిమి చరణ్ అన్నారు. శనివారం యాడికి మండల పరిధిలోని రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పరిమి చరన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలో ఇప్పటివరకు కొంతమంది తల్లిదండ్రులే భాగస్వాములు అయ్యేవారని, ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో అందరూ భాగస్వామ్యం అవుతారని, ఇది మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ఈ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు, పిల్లలు ఉన్నత స్థాయి చదువులో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర కూడా చాలా ముఖ్యమని విద్య పట్ల వారు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరియైన విద్యా బోధన చేస్తున్నారా లేదా పిల్లలు బాగా చదువుతున్నారా అనే విషయాలు తెలుసుకోవాలంటే ప్రతి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాలకు హాజరు అయితే పిల్లల సామర్థ్యం కూడా తెలుస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద లాంటి మహోన్నతులను స్ఫూర్తిగా తీసుకోవాలి : రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి..



పామిడి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ఐదవ వార్డ్ స్కూల్ నందు ఉపాధ్యాయుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఐదో వార్డ్ స్కూల్ నందు జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ తేల్బాషా,స్కూల్ చైర్మన్ ఆంజనేయులు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన పద్ధతిలో చదువుకొని ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు పేరు తీసుకురావడానికి తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని హాజరైన తల్లితండ్రులకు సూచించారు. అంతేకాకుండా స్వామి వివేకానంద లాంటి మహోన్నతులను స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణతో మెదగాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గురుస్వామి, ఐటీడీపి ఎర్రగుడి జిలాన్ బాషా, టీడీపి నాయకుడు బెలుగాం సెక్షా వలి, మన్సూర్, కరీముల్లా మరియు ఐదవ వార్డు ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లితండ్రులు హాజరయ్యారు..

## మెగా పేరెంట్స్ డే కార్యక్రమలో పాల్గొన్న మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు



ఆత్మకూరు, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం రోజున ఘనంగా మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర లో తొలిసారి నిర్వహిస్తున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం లలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి సునీత ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం ఆత్మకూరు పంచాయతీ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆత్మకూరు, మరియు ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పాల్గొని విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు పిల్లల చదువులపై విధివిధానాలు వివరిస్తూ అభివృద్ధిపై వివిధ అంశాలను వివరించారు. అలాగే పాఠశాల నందు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ శ్రీనివాసులు , మాజీ సర్పంచ్ శేశాంక్ చౌదరి, సూర్యనారాయణ, ఎమ్మార్వో లక్ష్మీ నాయక్,ఎంపీడీవో లక్ష్మీనరసింహ, ఎంఈఓ నరసింహారెడ్డి,హైస్కూల్ చైర్మన్ బోమయ్య ,వైజ్ చైర్మన్ ఆదమ్మ, రామదాసు, అక్కులన్న, లక్ష్మీదేవమ్మ, ఓబుళపతి ,తిక్కస్వామి,అంకె ఆనంద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ పాఠశాల నీమా రోజ్, మరియ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి





యాడికి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఏర్పాటుచేసిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో తాడపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అస్మిత్ రెడ్డి విద్యార్థులతో ముచ్చటిస్తూ ఎలా చదువుతున్నారు, వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే చదువు ఎంతో ముఖ్యమని తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎలా చదువుతున్నారు అనే విషయంపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల విద్యాధికారి కాశప్ప, పాఠశాల ప్రత్యేక అధికారి నిర్మల, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తపోవనంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నేడు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల



అనంతపురం, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

పూర్వ విద్యార్థిగా తనవంతుగా జడ్పీ ఉన్నత పాఠశాలకు 50వేల రూపాయలును పాఠశాల యాజమాన్యానికి అందించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి రాయల్ మురళిని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు

## కూడేరు నూతన సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ యూత్



కూడేరు, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నూతన సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ రాజును తెదేపా యూత్ మర్యాదపూర్వకంగా కలిస శుభాకాంక్షలు తెలియజేశారు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలోమద్దినేని శ్రీనివాసులు, నూతన పార్టీ శివశంకర్, తెలుగు యువత నాయకులు మదమంచి దామోదర, రాఘవ, చంద్ర, సుధాకర, ఎర్రి స్వామి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత పశుగణనను నిర్వహిస్తున్న మండల పశు వైద్యశాల అధికారులు




కూడేరు, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల వ్యాప్తంగా పశువైద్యశ్యాల అధికారినిలు, అధికారులు గత నెల 25 తేదీ నుండి 28-2-2025 వరకు మండల వ్యాప్తంగా ఆయా పశు వైద్యశాల అధికారులు, అధికారినిలు పశు గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఆయా పశు వైద్యశాలల ఆధ్వర్యంలో పశుగణన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి పశువుల ఉన్న రైతులు ఆయా పశువైద్యశాల పరిధిలోని పశుగణన సర్వేకు సహకరించి పశు గణను పూర్తి చేసుకోవాల్సిందిగా చోళ సముద్రం పశువైద్యాధికారిని డాక్టర్ శ్వేత తెలియజేశారు.

## మండల వ్యాప్తంగా ఈరోజు మెగా పేరెంట్ - టీచర్ సమావేశం.



శింగనమల, డిసెంబర్ 7 (అనంత ప్రభ)

ఏపీ ప్రభుత్వం విద్యా సంస్కరణల దిశగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వం తమ నిర్ణయాల్లో పేరెంట్స్ ను భాగస్వాములను చేస్తోంది. ప్రభుత్వ ఆలోచనలను పేరెంట్స్ తో పంచుకుంటూ..వారి సూచనలతో ముందుకు వెళ్లాలని భావిస్తోంది. అందులో భాగంగా మండల వ్యాప్తంగా నేడు మెగా పేరెంట్ - టీచర్ సమావేశానికి నిర్ణయించారు. ఏపీ ప్రభుత్వం ఈ మెగా పేరెంట్ - టీచర్ సమావేశాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. మండల కేంద్రం లోని ఎం ఎం పి స్కూల్ (మెయిన్ ). జడ్పీపీ హైస్కూల్లో ఈ కార్యక్రమాన్ని సింగనమల్ల ఎమ్మార్వో బ్రహ్మయ్య ఎంపీడీవో నిర్మల కుమారి సిఐ కౌలుట్లయ్య. శంకర్ నాయక్. భారీగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్నాహాలు చేస్తున్నారు. ఆ పాఠశాల ఎదుట ఉదయమే పేడా నీళ్లు చదివి ముగ్గులు వేయడం కనిపించింది.. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం తో ఏర్పాట్లు చేయడం కనిపించింది..

## ఘనంగా గంగమ్మ అమ్మవారి జాతర..



పామిడి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)


పామిడి పట్టణంలోని స్థానిక బెస్తవీధి నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ అమ్మ వారి జాతర సందర్భంగా శనివారం మధ్యాహ్నం భోజన ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా భక్తాదులందరూ పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల పూలతో అమ్మవారిని అలంకరించి పట్టణంలోని పురవీధులను నడుమ అమ్మవారి ఊరేగింపును ఘనముగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా డిసెంబర్ 7వ తేదీన గంగమ్మ అమ్మవారి జాతర ను ఘనంగా జరుపుకుంటామని, భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని గంగమ్మ అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి పురవీధుల నడుమ అమ్మవారి ఊరేగింపును నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.

## కస్తూరిబాయ్ గురుకులం పాఠశాల కాంపౌండ్ వాల్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు



గుంతకల్లు, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు పట్టణం కస్తూరిబాయ్ గురుకులం పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కస్తూరిబాయ్ గురుకులం పాఠశాల కు కాంపౌండ్ వాల్ లేక ఇబ్బంది పడుతున్న పిల్లలను చూసి కచ్చితంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని భూమి పూజ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండలం టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చెన్నకేశవరెడ్డి..



పామిడి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
గుంతకల్లు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవాడలోని మాజీ సీఎం వైఎస్ జగన్ నివాసం నందు గుంతకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి కుమార్తె, గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు జానకిరామిరెడ్డి మరియు గుత్తి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం లో నెలకొన్న రాజకీయ పరిస్థితులను మాజీ సీఎం వైఎస్ జగన్ అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, సీనియర్ నాయకుడు జానకిరామరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి మరియు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

## నగల చోరీ కేసును మూడు గంటల్లో చేదించిన పోలీసులు..



పామిడి, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
పామిడి మండలం రామరాజు పల్లి గ్రామానికి చెందినటువంటి ముసలి రెడ్డి విశ్వనాథరెడ్డి కుమార్తె వివాహం పామిడి పట్టణములోని కోగటం కళ్యాణ మండపంలో గురువారం రోజున జరిగింది. ముహూర్త సమయంలో పెళ్లికూతురు గదిలో ఉంచినటువంటి రెండు బంగారు వడ్డాణాలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై పెళ్లి కూతురు తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా పామిడి సీఐ యుగంధర్ నేతృత్వంలో ఘటన స్థలాన్ని పరిశీలించి అనుమానవస్పద వ్యక్తులను విచారించారు. ఈ దర్యాప్తులో భాగంగా పెళ్లి కూతురికి మేకప్ చేయడానికి వచ్చినటువంటి బ్యూటీషియన్ పామిడి బైపాస్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతూ ఉండటంతో ఆమెను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీ చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది. పోలీసులు ఆమె వద్ద నుండి చోరీకి గురైన రెండు బంగారు వడ్డనాలను రికవరీ చేయడం జరిగింది. కేవలం మూడు గంటల్లోనే ఈ చోరీ కేసును పోలీసులు చేదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ యుగంధర్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఆత్మకూరు కేజీబీవీ నందు ఘనంగా మెగా పేరెంట్స్ డే నిర్వహించిన ప్రిన్సిపల్ లీమారోస్





ఆత్మకూరు, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల నందు శనివారం రోజున ప్రభుత్వ ఆదేశాల మేరకు కేజీబీవీ ప్రిన్సిపల్ లీమరో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని స్కూల్ కమిటీ చైర్మన్ల తో మరియు గ్రామ పెద్దలతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని తల్లిదండ్రులు స్కూల్ కమిటీ చైర్మన్లు గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు. అనంతరం కేజీబీవీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమములో విద్యార్థిని తల్లిదండ్రుల, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యారంగం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ప్రతి పాఠశాలలోనూ నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఎందుకు మనము నిర్వహిస్తాన్నము అనే వాటిపై అందులోని వివిధ అంశాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యా రంగమైన, వ్యవసాయ రంగమైన, కార్మిక రంగమైన ఏ రంగమైన అభివృద్ధి చెందాలంటే ఒక్కరే అనుకుంటే మాత్రం అభివృద్ధి జరగదు. సాధారణంగా ఒక పాఠశాలను తీసుకుంటే ఒక్క ఉపాధ్యాయుని వల్ల అభివృద్ధి జరగదు. పాఠశాలలో ఉన్నటువంటి ప్రతి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పిల్లలు పిల్లలు లేక తల్లిదండ్రులు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ఎప్పుడైతే అందరూ సహకారం ఉంటుందో అప్పుడే అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంటుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసాత్మకంగా ప్రతి పాఠశాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ పాఠశాలలు అభివృద్ధి లక్ష్యంగా మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ఎందుకు నిర్వహించుకోవాలంటే విద్య హక్కు చట్టం 2009లో కేంద్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు ప్రతి విద్యార్థి, విద్యార్థిని కూడా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలి. విద్యావంతుల కావాలనేది ప్రభుత్వ యొక్క లక్ష్యం ఈ విద్యా హక్కు చట్టంలో సమాజ భాగస్వామ్యన్ని (సాహాకారన్ని) పాఠశాలకు అనుసంధానం చేసినట్లయితే పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులకి అలాగే విద్యార్థులయొక్క తల్లిదండ్రులకు, పాఠశాలకి సమిష్టి బాధ్యత గా అభివృద్ధి లక్ష్యంగా సహాయ సహకారాలు అందించినట్లయితే ఈ పాఠశాలలు యొక్క విద్యా వ్యవస్థ కూడా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతోనే ఈ మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా స్థానికంగా ఉన్నటువంటి గ్రామ పెద్దలు, చదువుకున్నవారు విద్యార్థులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు, అందరూ కలిసికట్టుగా స్వార్థం లేని సహాయ సహకారాలు అందిస్తూ కలిసికట్టుగా పని చేస్తామో అప్పుడే పాఠశాల కూడా అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ప్రస్తుత సంవత్సరం ఆగస్టు 15 న ప్రధానమంత్రి వికసితభారత్ అనే కార్యక్రమం ద్వారా భారతదేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని ధ్యేయంతోని మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలలను అభివృద్ధి లక్ష్యంగా అందరు సహాయ సహకారాలు ఎంతో అవసరమని కేజీబీవీ ప్రిన్సిపాల్ లీమారోస్ మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లక్ష్మీ నాయక్, విద్యాధికారి నరసింహారెడ్డి, ఎంపీడీవో లక్ష్మీ నరసింహ, కేజీబీవీ ప్రిన్సిపాల్ లీమారోస్, పాఠశాల చైర్మన్ లత, ఉపాధ్యాయురాలు కవిత, మంజుల, శివమ్మ, ప్రసన్నలక్ష్మి, సుజాత, లీలావతి, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయురాలి ఉదారం.
## -గిరిజన కాలనీ విద్యార్థులకు ఉచిత విద్య సామాగ్రి పంపిణీ



ఉరవకొండ , డిసెంబర్ 7 (అనంత ప్రభ)
పట్టాభి గిరిజన కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న శ్రీమతి జి పద్మావతమ్మ స్పందించి 30 మంది విద్యార్థులకు తన సొంత డబ్బులు వెచ్చించి శుక్రవారం విద్యాసామాగ్రిని పంపిణీ చేసి తమ ఔదార్యం చాటుకున్నారు.

విద్యార్థుల అవసరాన్ని గుర్తించి పలకాలు నోటు పుస్తకాలు తన సొంత ఖర్చులతో వెచ్చించి కొనుగోలు చేసి పంపిణీ చేశారు. బి ఎన్ కండ్రిగ మండలం పట్టాభి గిరిజన కాలనీలో జి పద్మావతమ్మ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగాపనిచేస్తోంది. ఉపాధ్యాయ కుటుంబం నుంచిపద్మావతమ్మ వచ్చారు. పేదల అభివృద్ధి ముఖ్యంగా గిరిజనులను తీర్చిదిద్దాలన్నతపనతో ఆమె పనిచేస్తుంది. చదువుల తల్లిగా పద్మావతమ్మకు పేరు ఉంది. గుణాత్మక విద్యా బోధనకు ఆమె పెట్టింది పేరు. సాధారణంగా ఉపాధ్యాయులు అంటే పినాసితనానికి మారుపేరని విమర్శలు మూటగట్టుకుంటున్నారు. అయితే ఉపాధ్యాయురాలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పలకలు పంపిణీ చేసి తన ఔదార్యం చాటుకోవటంతో శనివారం జరిగిన మెగా తల్లిదండ్రుల సమావేశంలోఆమెపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులువి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతనఅర్బన్ ఇన్స్పెక్టర్ గా మహానంది బాధ్యతలు స్వీకరణ.



ఉరవకొండ , డిసెంబర్ 7 (అనంత ప్రభ)
ఉరవకొండ అర్బన్ పోలీస్ స్టేషన్నూతన సీఐగా బీ మహానంది శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసిపరిచయాలు చేసుకున్నారుఅనంతరం .క్రైమ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్కు వచ్చే వారిపట్లమర్యాదగా నడుచుకోవాలని హితవు పలికారు. అసాంఘిక శక్తుల పట్ల ఉక్కు పాదంతో అణిచివేస్తామని నూతన సిఐ బి మహానంది తెలిపారు. 55వేల జనాభా కలిగిన ఉరవకొండ పోలీస్ స్టేషన్లో ఇద్దరు సర్కిల్ అధికారులు ఉండగా కేవలం ఒకే ఒక్క సబ్ ఇన్స్పెక్టర్ ఉన్నారు. మరొక సబ్ ఇన్స్పెక్టర్ ను నియమించాల్సి ఉంది. గతం లో ఇద్దరు ఉండేవారు. కాలక్రామీణ ఒక్కరికే పరిమితం అయ్యారు. ఇంకొక్కరిని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉరవకొండ ప్రాంతంలో గత కొంత కాలంగా వరుస నగదు, బంగారం చోరీలు అధికంగా జరుగుతున్నాయి. రికవరీ లు మాత్రం నామ మాత్రంగా ఉన్నాయని ఫిర్యాదులు వెలువెత్తు తున్నాయి.
ఇది ఇలా ఉంటే పోలీస్ స్టేషన్ ఆవరణం లో ఉన్న పోలీస్ నివాస గృహాలు నివాస యోగ్యంగా లేవు. వాటిని పునః నిర్మాణ చర్యలు చెప్పడటం, హామీలు ఇవ్వడం హామీలు గానే మిగిలి పోయాయి. గత ప్రభుత్వం హామీలు చేష్టలుడిగాయి.
ప్రభుత్వం మారింది. ఉరవకొండ ప్రాంతానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పదవి దక్కిన దృష్ట్యా పోలీసు వసతి గృహాలకు మోక్ష్యం లభిస్తుందని పోలీసుల్లో సర్వత్రా వ్యక్తం అవుతోంది. వెయిట్ అండ్ సీ..

## ఎంపీపీ పాఠశాలలో, ఆత్మీయ, సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు



మడకశిర, డిసెంబర్ 7 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం మెలవాయి గ్రామంలో ఎంపీపీ స్కూల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా హాజరయ్యారు. స్కూల్ కమిటీ చైర్మన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నారా లోకేష్ విద్యాసంస్థల ల్లో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులందరికీ తల్లికి వందనం త్వరలోనే ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు స్కూలు కమిటీ సభ్యులు టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రంగనాథ్, గోవిందరాజులు డీలర్ రామకృష్ణ తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజలు



ఉరవకొండ , డిసెంబర్ 7 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలోని నార్పల మండలంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ఆవరణంలో శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపనపూజలు జరిగాయి. గత రెండు రోజులుగా భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ప్రతిష్టాపన పూజల్లో భాగంగా, పుష్పాభిషేకాలు క్షీరాభిషేకాలు భక్తులు జరిపించారు.
ఉదయం ప్రాత : కాల పూజలు దీక్ష హెూమాలు భక్తుల సందడితో కిటకిటలాడింది. .
శుక్రవారం ఉదయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు.
శనివారం ప్రతిష్టాపన పూజలు కొనసాగాయి. ఉదయం 10:20 గంటల నుంచి 11 గంటల వరకు మంత్రపుష్పం మహా మంగళ హారతి అనంతరం స్వామివారికి కల్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులుబోడపాటి నిరంజన్ నాయుడు, బోడపాటి హరిప్రియా చౌదరి, నరసింహ నాయుడు, శ్రీమతి సావిత్రమ్మ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఈరోజు తాడిపత్రి పట్టణం 30 వార్డులోని గవర్నమెంట్ హైస్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున





తాడిపత్రి , డిసెంబర్ 7 (అనంత ప్రభ)
ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ కి హాజరై పేరెంట్స్ పిల్లల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అందులో భాగంగా.
తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగం
మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు, విద్యాభివృద్ధికి కొన్ని సూచనలు ఇస్తూ, మీ సహకారం కోరుతున్నాను.
- మీ పాప /బాబు.. బాగా చదువుతారు.
- ఏదైనా సబ్జెక్టులో కొద్దిగా వెనకబడినట్టున్నా, వారిని గైడ్ చేసి అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా తీర్చిదిద్దుతాం.

బడి నుంచి ఇంటికి వచ్చాక
- మీ పిల్లలు బడి నుంచి ఇంటికి వచ్చాక, ముందుగా చక్కగా స్నానం చేసి, బట్టలు మార్చుకోమని చెప్పాలి.
- కాసేపు మీ పాప/బాబుతో ఫ్రెండ్లీగా మాట్లాడండి.
- ఆ రోజు స్కూలులో ఏ టీచర్ ఏం చెప్పారు, అని అడుగుతూనే.. ఫ్రెండ్స్ సరదాగా ఏం మాట్లాడుకున్నారు అనేది ప్రేమగా వారి పక్కన కూర్చొని తెలుసుకోవాలి.
- ఆరోజు పాఠశాలలో ఏ సబ్జెక్ట్ లో హెూంవర్క్ ఇచ్చారో తెలుసుకోవాలి.
- వారికి ఇష్టమైన సబ్జెక్టు హెూంవర్క్ ముందుగా చేయమని చెప్పి. అక్కడే ఉండి ఆ అంశానికి సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానం రాబడుతూ ఉండాలి.
- కఠినంగా ఉండే సబ్జెక్టుని పక్కన కూర్చోబెట్టుకుని అవకాశం ఉంటే వివరిస్తూ వారిచే హెూం వర్క్ ని పూర్తి చేయించాలి.
- మీ పిల్లలు ఎవరెవరితో ఆడుకోవాలని ఇష్టపడుతున్నారో వారిని మీరు గమనించాలి. ఎవరంటే భయపడుతున్నారో, అయిష్టంగా ఉన్నారో... అనునయంగా అడిగి తెలుసుకోండి. తల్లిదండ్రులు కానీ, ఇంట్లో వాళ్లు కానీ పిల్లలను దుకాణాలకు పంపించి సిగరెట్లు, బీడీలు, చుట్టలు, గుట్కాలు, మద్యం లాంటివి తెప్పించడం చేయకూడదు. మాట వినకుండా బయటకెళ్లి ఎవరితోనైనా ఆడుకుంటానని మొండి పట్టు పడుతుంటే, ఆ పిల్లలు ఎవరో? వారికి చెడు అలవాట్లు ఉన్నాయా? వారి కుటుంబ నేపథ్యం కూడా గమనించాలి. తరచుగా కోపం, ఆందోళనకు గురి అవుతుంటే వాటికి గల కారణాలను తెలుసుకొని వారితో ప్రేమగా మాట్లాడాలి. అప్పుడప్పుడూ పిల్లల ఒంటి మీద గాయాలు.. ఇంజక్షన్ వేసిన గుర్తులు ఏమైనా ఉన్నాయేమో పరిశీలించాలి. శారీరక అనారోగ్యానికి గురి అవుతుంటే తేలికగా తీసుకోకుండా పిల్లలతో మాట్లాడి సరైన వైద్యం చేయించాలి. ఖాళీ సమయంలో పిల్లలకు చిన్నచిన్న కథలు, మీ కుటుంబంలో పెద్దల గొప్పతనం గురించి సరదాగా చెప్పాలి. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, విద్య విలువ తెలిసేలా మీ పిల్లలకు వివరించండి. చదువులో వెనుకబడిన పిల్లలను అందరి ముందు హేళన చేయకుండా, ప్రయత్నిస్తే బాగా చదవగలవు అని ప్రోత్సహిస్తూ ఉండాలి. తరచుగా పాఠశాలకు వచ్చి మీ పిల్లల ప్రగతిని గమనించాలి. అమ్మా నాన్నలు పిల్లలకు మంచి-చెడు అర్థమయ్యేలా వివరించాలి. చిన్నచిన్న తప్పులు చేసినప్పుడు వారికి అర్థమయ్యేలా వివరించాలి. సున్నితంగా మందలిస్తూనే, స్నేహితులుగా ఉండాలి. అప్పుడే వాళ్ళలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. ఆనందంగా చదువుకోగలుతారు. తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్బి రంగయ్యగారు, సీనియర్ ఉపాధ్యాయులు రామ మోహన్ రెడ్డి గారు, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీమతి నజీరున్ గారు, ప్రభుత్వ డాక్టర్ సయ్యద్ ముస్కిన్ వలి తదితరులు

AP 4PG 08 12 2024 SUNDAY qxp_Layout 1 07-12-2024 11:31 PM Page 4



# బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్‌లో ఇస్మార్ట్ పోరి సెగలు.. అక్కడ ముడి విప్పిందో అంతే!



తెలుగు సినీ పరిశ్రమలో కన్నడ భామల హవా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అనుష్క శెట్టి, రష్మిక మందన్న, అషికా రంగనాథ్, శ్రీలీల, ప్రియాంక మోహన్ తదితరులు టాలీవుడ్‌ను ఏలుతున్నారు. ఈ కోవలోకే వస్తారు నభా నటేష్. చూడచక్కని అందం, మెస్మరైజింగ్ లుక్‌తో తెలుగు ప్రక్షకులకు బాగా దగ్గరయ్యారు నభా. అయితే ఏమైందో ఏమో కానీ ఈ ముద్దుగుమ్మ తెలుగు సినిమాలలో కనిపించడం లేదు

11 డిసెంబర్ 1995న కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పట్టణం శృంగేరీలో జన్మించారు నభా నటేష్. ఉడిపిలోని ఎన్ఎంఏఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేశారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ వైపు వచ్చిన నభా.. భరత నాట్యం, వెస్ట్రన్ డ్యాన్స్‌లలో ప్రావీణ్యం సంపాదించారు. ప్రకాష్ బెలావడి అనే జాతీయ అవార్డ్ అందుకున్న దర్శకుడు ఈమె కెరీర్‌ను మలుపు తిప్పి సినీ జీవితం వైపు బలమైన అడుగులు వేయించారు.

19 ఏళ్ల వయసులో కన్నడ అగ్ర కథానాయకుడు శివ రాజ్ కుమార్ హీరోగా వచ్చిన వజ్రకాయలో హీరోయిన్‌గా నటించే అవకాశాన్ని అందుకున్నారు నభా నటేష్. ఈ సినిమా ఏకంగా 100 రోజులు ప్రదర్శింపబడటంతో పాటు వసూళ్ల వర్షం కురవడంతో తొలి చిత్రంతోనే నభా నటేష్ లక్కీ హ్యాండ్ అనిపించుకున్నారు. తర్వాత సాహెబాలో నటించిన నభా నటేష్ .. 2018లో సుధీర్ బాబు హీరోగా వచ్చిన నన్ను దోచుకుందువటే మూవీ ద్వారా తెలుగు వారిని పలకరించారు. -

తన క్యూట్ లుక్స్, నటనతో టాలీవుడ్ డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కళ్లలో పడిన నభా నటేష్ .. ఆయన దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్‌లో ఛాన్స్ అందుకున్నారు. ఇందులో నటన, డ్యాన్స్, డైలాగ్‌లలో ఇరగదీసిన నభా నటేష్ ఇస్మార్ట్ పోరి అనిపించుకున్నారు. రాబోయే రోజుల్లో ఈ ముద్దుగుమ్మ దున్నేస్తారని అంతా అనుకున్నారు. ఆ తర్వాత నభా నటేష్ చేసిన డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ వంటి చిత్రాలు ఫ్లాప్ అయ్యాయి.

ఫ్లాప్స్ వచ్చినా హీరోయిన్లు ఎక్కడో ఒక చోట కనిపిస్తారు. కానీ దాదాపు ఏడాది పాటు నభా నటేష్ కనిపించకపోవడంతో ఆమెకు ఏమైందా అని అభిమానులు షాక్ అయ్యారు. తనకు యాక్సిడెంట్ జరిగిందని.. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో కొన్ని సర్జరీలు కూడా చేయాల్సి వచ్చిందని స్వయంగా నభా నటేష్ సోషల్ మీడియా ద్వారా చెప్పడంతో అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదం కారణంగా శారీరకంగా, మానసికంగా ఎంతో బాధను అనుభవించానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభూలో హీరోయిన్‌గా నటిస్తున్న నభా నటేష్ ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఆమె తరచుగా తన వ్యక్తిగత వివరాలు, సినిమాల డిటెయిల్స్‌ను అప్‌డేట్ చేస్తుంటారు. తాజాగా బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ డ్రెస్‌లో డీప్ నెక్ అందాలను చూపిస్తూ ఆమె చేసిన ఫోటో షూట్ కుర్రాళ్లకు సెగలు రేపుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంకేందుకు ఆలస్యం మీరూ ఓ లుక్కేయండి.




# అక్కినేని కోడలా మజాకా.. నేషనల్ లో కాదు.. ఇంటర్నేషనల్ లెవెల్ లో..!



శోభితా ధూళిపాళ్ల.. ఈ అమ్మడు పేరు తెలియని సిని ప్రియులుండరు. ఒకప్పుడు నటిగా, తెలుగు అమ్మాయిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఇటీవల అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్ మెంట్ చేసుకుని అక్కినేని కోడలిగా పరిచయమయ్యింది. ఈ ఎంగేజ్ మెంట్ తరువాత శోభితా మోస్ట్ పాపులర్ సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుపై మరింత ఫోకస్ పెరిగింది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఓ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ అయింది. స్టేట్ లెవల్, నేషనల్ లెవల్ ఫిల్మీ అవార్స్ కో కాదు. ఇంటర్నేషనల్ అవార్డుకు నామినేట్ అయింది. ఇంతకీ అక్కినేని కోడలు ఏ అవార్డుకు నామినేట్ అయ్యిందంటే?

బాలీవుడ్ మూవీతో ఫేమస్ అయినా శోభిత వాస్తవానికి తెలుగు అమ్మాయే. కాలేజ్ డేస్ లోనే మోడలింగ్ లోకి అడుగుపెట్టింది శోభిత. ఇండియాలో ప్రముఖ మోడల్స్ శోభిత పేరు తెచ్చుకుంది. శోభిత బ్యూటీ కంటెస్ట్ ల్లో పాల్గొని పలు టైటిట్ లను సొంతం చేసుకుంది. ఆ తరువాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శోభిత. తొలిసారి విక్కీ విశాల్ హీరోగా అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రూపొందిన 'రామన్ రాఘవ్ 2.0' మూవీలో నటించింది. ఆ తర్వాత 'చెఫ్','కళాకంది'అనే హిందీ చిత్రాల్లో తన నటనతో మెప్పించింది. తరువాత అడివి శేష్ హీరోగా నటించిన 'గూఢచారి'తో టాలీవుడ్ అడుగుపెట్టింది శోభితా. మేడ్ ఇన్ హెవెన్, ది నైట్ మేనేజర్, మేజర్ మూవీస్ తో తెగ పాపులారిటీ సంపాదించుకుంది.

ఇదెలా ఉంటే.. శోభిత దూళిపాళ్ల.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డుల నామినేషన్స్ లో నిలిచింది. ఈ ఏదాడి ఎమ్మీ అవార్డులను ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అందజేస్తుంది. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల ఈవెంట్ యూఎస్‌లోని న్యూయార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ కు ఇండియన్ కమెడియన్, నటుడు వీర్ దాస్ తొలిసారి వ్యాఖ్యతగా వ్యవహరించనున్నారు. 14 విభాగాల్లో అందజేసే ఈ అవార్డు కోసం ఈ ఏడాది 21 దేశాల నుంచి 56 మంది నామినేషన్స్‌లో ఉన్నారు.

అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, శోభితా ధూళిపాళ్ల నటించిన వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్' .. ఎమ్మీ అవార్డ్స్ 2024 లో బెస్ట్ డ్రామా సిరీస్ విభాగంలోనామినేట్ అయ్యింది. ఈ సిరీస్ లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్) (ఫ్రాన్స్), ది న్యూస్ రీడర్ – సీజన్ 2 (ఆస్ట్రేలియా), ఐయోసి ఎల్ ఎస్పియా అర్రెపెంటిడో – సీజన్ 2 (అర్జెంటీనా)లు ఈ అవార్డు కోసం పోటీపడుతున్నాయి. మరోవైపు.. 14 కేటగిరిలలో భారత్ నుంచి ఎన్నికైన.. మొదటి సిరీస్ గా రికార్డ్ సృష్టించింది. దీంతో చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ డ్రామా సిరీస్ కు అవార్డు దక్కుతుందో లేదో చూడాలి.

# 'కిస్సిక్' రెమ్యునరేషన్ .. అన్ని కాంట్రవర్సీలకు ఇచ్చిపడేసిన శ్రీలీల



భారతీయ చిత్ర పరిశ్రమలో స్పెషల్ సాంగ్స్ కి ఒక సెపరేట్ లీగ్ ఉంటుంది అని చెప్పాలి. పలు సినిమాలకి హైప్ ని ఇచ్చేది కూడా దాదాపు పాటలే అని చెప్పడంలో కూడా ఎలాంటి సందేహం లేదు. ఇపుడు వస్తున్న పలు భారీ చిత్రాల్లో దాదాపు ఐటెం సాంగ్ లేకుండా ఆ మూవీ పూర్తి కావడం లేదు. అలా ఇపుడు మొత్తం పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్న సినిమా ఏదన్నా ఉంది అంటే అది ఖచ్చితంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం పుష్ప 2 అని చెప్పొచ్చు.

దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా కోసం టాలీవుడ్‌తో పాటు యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్, దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ అంటే అదిరిపోయే సాంగ్స్‌కి పెట్టింది పేరు. ఇక సుకుమార్ అంటే ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్ . ఓ రకంగా అల్లు అర్జున్ ని పాన్ ఇండియా ఆడియెన్స్ కి రీచ్ అయ్యేలా చేసింది ఈ పాటలే అని చెప్పాలి. ఇలా పుష్ప 1 లో ఊ అంటావా సాంగ్ పాన్ ఇండియా సినిమాని షేక్ చేస్తే ఇపుడు పార్ట్ 2 కి కిస్సిక్ అనే సాంగ్ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

ఈ సాంగ్ లో టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల మెరిసింది. కిస్సిక్ సాంగ్ కోసం శ్రీలీల కంటే ముందు చాలా మంది హిందీ హీరోయిన్స్ పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఫైనల్ గా మేకర్స్ మాత్రం శ్రీలీల దగ్గర ఆగారు. బాలీవుడ్ బ్యూటీలను కూడా పక్కనపెట్టి శ్రీలీలనే ఈ ఆఫర్ వరించడం వెనుక రీజన్ ఏంటని సినీ వర్గాలు చర్చించుకున్నాయి. ఇందులో తేలింది ఏంటంటే ఆమె చాలా తక్కువ రెమ్యునరేషన్ తీసుకోవడమేనట. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్ లు 3 కోట్లు, 4 కోట్లు అడిగితే శ్రీలీలా మాత్రం కేవలం 1 కోటికే ఐటెం సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

పైగా శ్రీలీల ఇన్నేళ్ల కెరీర్ లో మొదటిసారి ఐటెం సాంగ్ ని కూడా ఒప్పుకోవడం అది కూడా అల్లు అర్జున్ వంటి స్టార్ హీరో పక్కన కావడంతో సినిమాకు బూస్ట్ వచ్చింది. ఇపుడు ఈ రెండు అంశాలపై కూడా శ్రీలీల క్లారిటీ ఇచ్చింది. శ్రీలీల ఈ సాంగ్ కోసం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదట. ప్రస్తుతానికి జీరో రెమ్యునరేషన్ తోనే సాంగ్ ని చేసింది అని తేలిపోయింది. ఇక దీనితో పాటుగా అసలు ఐటెం సాంగ్ ఎందుకు ఓకే చేసిందో కూడా రివీల్ చేసింది.

తనకి చాలా ఐటెం సాంగ్స్ చేయమని ఆఫర్స్ వచ్చాయని.. కానీ అవన్నీ రిజెక్ట్ చేసి పుష్పకి మాత్రమే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పింది. ఇదెందుకు అంటే పుష్ప 2 సాంగ్ మాత్రం తనకి మామూలు సాంగ్ లా అనిపించలేదట. అందుకే ఈ సాంగ్‌కి వెంటనే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పుకొచ్చింది. ఈ లెక్కన కిస్సిక్ సాంగ్ మాత్రం శ్రీలీలని గట్టిగానే ఎగ్జైట్ చేసింది అని చెప్పాలి. కానీ తనకి మాత్రం సమంతకి వచ్చిన రేంజ్ మార్కులు ఇంకా పడలేదు. మరి చూడాలి ఫుల్ సాంగ్ వచ్చాక ఎలా ఉంటుంది అని అనేది.

# దేవకీ నందన వాసుదేవ రివ్యూ అండ్ రేటింగ్

ఈ కథ పురాణాల నుంచి కొన్ని పాత్రలను, థీమ్ ని ఆధారంగా చేసుకొని సెటప్ చేయబడింది. కంసరాజు(దేవదత్త నాగ్) మహా క్రూరుడు తనకి ఎవరు ఎదురెళ్ళినా, వెళ్లాలనే ఆలోచన వచ్చినా కూడా వారికి చివరికి మిగిలేది మరణమే. అలాంటి వాడికి ఓ రోజు కాశీలో మరణగండం అది కూడా అతని సొంత చెల్లెలు మూడో సంతానం వల్ల కలిగే బిడ్డ మూలాన జరుగుతుంది అని చెబుతాడు. అంతే దీనితో కోపంతో ముందు తన చెల్లెలి భర్తని క్రూరంగా చంపేస్తాడు.

దీనితో తన చెల్లెలి భర్తకి తమ్ముడు.. కంసరాజుపై పెట్టిన పోలీసు కేసుతో 21 ఏళ్ళు తాను జైల్లో ఉండాల్సి వస్తుంది. ఈ 21 ఏళ్ల గ్యాప్ లో తనని చంపే మూడో సంతానం పుడుతుందా? అది ఏ రూపంలో ఉంటుంది. ఈ సమయంలో సత్య (మానస వారణాసి) ఎవరు? తనతో కృష్ణ(అశోక్ గల్లా) ప్రేమలో ఎలా పడతాడు? జైల్లో నుంచి బయటకి వచ్చిన కంసరాజుకి కృష్ణ దగ్గరవుతాడు. కంసరాజుకి కృష్ణకి ఏమన్నా సంబంధం ఉంటుందా? కంసరాజు చెల్లెలు దాచిన రహస్యం ఏంటి? చివరికి కంసరాజు మరణిస్తాడా లేదా? అనేవి సినిమాలో అసలు కథ.

ఇటీవల టాలీవుడ్ సహా సౌత్ నుంచి వస్తున్న మైథలాజి టచ్ ఉన్న చిత్రాలకి ఎలాంటి ఆదరణ దక్కుతుందో చూస్తున్నాం. ఈ దేవకీ నందన వాసుదేవ కూడా ఇదే కోణంలో అది కూడా సెన్సేషనల్ హిట్ హను మాన్ ని అందించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథతో వచ్చింది. అయితే ఇది మాత్రం ఆ మిగతా సినిమాల తరహాలో ఆకట్టుకోవడంలో విఫలం అయ్యిందని చెప్పడంలో సందేహం లేదు.

ట్రైలర్ లో చూపినట్టుగా ఓ ఇంట్రెస్టింగ్ స్టార్ సినిమాలో కూడా మొదలవుతుంది. దీనితో ఆడియెన్స్ లోనూ చూడాలన్న ఆసక్తి కూడా పెరుగుతుంది. కానీ మెల్లగా సినిమాలో ప్రొసీడింగ్స్ చూస్తూ ఉంటే మాత్రం నీరసం రాక మానదు. సినిమాలో నడుస్తున్న కథనం కారణంగా కొన్ని సీన్స్ ఓవర్ డ్రమాటిక్ గా చాలా అవుట్ డేటెడ్ గా కనిపిస్తాయి. వీటితో సినిమా చూస్తున్నంతసేపు పరమ బోరింగ్ ఫ్లిక్ చూస్తున్న అనుభూతి కలుగక మానదు. అయితే ఈ తరహా సినిమాలో మరీ అన్నీ బోరింగ్ ఎలిమెంట్సేనా అంటే కొన్ని ట్విస్ట్ లు మాత్రం బాగున్నాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ బ్లాక్ అండ్ క్లైమాక్స్ బ్లాక్ బాగా అనిపిస్తాయి.

సినిమాలో నటీనటుల ఎంపిక, కొందరి ఓవర్ యాక్షన్ లు అయితే అసలేం సినిమా తీశారు అనిపిస్తుంది. యువ హీరోలు మాస్ ఇమేజ్ కోసం తమకి మించిన రోల్స్ చేసినట్టుగా కూడా అశోక్ గల్లా పాత్ర చూస్తే అనిపిస్తుంది. సినిమాలో ఓవర్ డైలాగులు అనవసరం అనిపిస్తాయి. లైన్ లో మాత్రమే పస ఉంది కానీ కథనం నడిపిన తీరు మాత్రం దారుణంగా అనిపిస్తుంది. దర్శకుడు ఈ విషయంలో మరిన్ని జాగ్రత్తలు వహించాల్సింది. ఇంకా సినిమాలో లవ్ ట్రాక్ అలాగే ఎమోషన్స్ కూడా అసలు వర్కౌట్ కావు. ఒక మూస ధోరణిలో పాత చింతకాయ పచ్చడి సినిమా చూస్తున్న భావన ఈ సినిమా చూస్తున్నంతసేపు ఆడియెన్స్ మైండ్ లో రన్ అవుతుంది.

నటీనటుల విషయానికి వస్తే.. 'హీరో' అనే సినిమాలో డీసెంట్ ఎంట్రీ ఇచ్చిన అశోక్ గల్లా అందులో మంచి స్క్రీన్ ప్రెజెన్స్ తో కనిపించాడు. ఈ సినిమాలో పూర్తిగా మాస్ హీరో అయ్యిపోవాలి అని చేసే ప్రయత్నం మాత్రం సరిగ్గా సాగలేదు. తన లుక్స్ వరకు బాగున్నాయి. కానీ తనపై ఫైట్ సీన్స్ లాంటివి చాలా ఓవర్ గా అనిపిస్తాయి. ఓ పెద్ద బల్క్ బాడీ ఉన్న హీరోలు చేయాల్సిన ఫైట్స్ ని తనతో చేయించినట్టు అనిపిస్తుంది.

హీరోయిన్ మానస వారణాసి తన రోల్ లో హోమ్లీ లుక్స్ లో కనిపిస్తుంది. తన నటన పర్వాలేదు కానీ ఇంకా ఇంప్రూవ్ కావాల్సి ఉంది. ఇక వీరితో పాటుగా ఆదిపురుష్ సినిమాలో హనుమంతుని రోల్ చేసిన బాలీవుడ్ నటుడు



దేవదత్త నాగే మాత్రం విలన్ గా అదరగొడతారు. ఆదిపురుష్ లో ఎంతో సౌమ్యంగా, గంభీరంగా కనిపించిన తాను ఈ సినిమాలో విలన్ గా అత్యంత క్రూరంగా విలనిజాన్ని ఉట్టి పడేలా చూపించారు. తనకి ఈ తరహా విలన్ రోల్స్ పడితే ఇంకా బాగుంటుంది ఏమో. ఇక వీరు మినహా ఝాన్సీ, దేవయాని తమ పాత్రల్లో బాగానే చేశారు. గెటప్ శ్రీను, శత్రులు నవ్విస్తారు.

సాంకేతిక వర్గానికి వస్తే .. మైథలాజికల్ టచ్ ఉన్న సినిమాలకి ఎలానో ఖర్చు ఉంటుంది. కాగా ఈ చిత్రానికి కూడా మేకర్స్ పెట్టిన ఖర్చు విజువల్స్ లో కనిపిస్తుంది. అయితే కొన్ని సీన్స్ లో వి ఎఫ్ ఎక్స్ ఇంకా నాచురల్ గా ఉండాల్సింది. అలాగే సినిమాటోగ్రఫీలో ఒక మాస్ చిత్రానికి కావాల్సిన విజువల్స్ ని అందించారు. భీమ్స్ సంగీతం పర్వాలేదు ఇంకొంచెం బెటర్ గా ఉండాల్సింది. ఎడిటింగ్ వర్క్ లో చెప్పడానికి ఏమి లేదు. చాలా వరకు పనికిరాని బోరింగ్ సన్నివేశాలే ఉన్నాయి . సో తాను ఎన్ని కటింగులు వేసినా ఈ సినిమాని కాపాడడం కొంచెం కష్టమే. సోమినేని రామకృష్ణ నిర్మాణం వహించారు. తన ఖర్చు సినిమాలో కనిపిస్తుంది కానీ ఆ ఖర్చుకి సరైన ఫలితాన్ని అందుకోవడంలో మిస్ ఫైర్ అయ్యింది.

ఇక ఫైనల్ గా చెప్పొచ్చేది ఏంటంటే.. రెండో సినిమాకే మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలని చాలా మందికి ఉండొచ్చు. కానీ ఆ మాస్ ని వెతుక్కుంటూ వెళ్లే ప్రయాణంలో అశోక్ గల్లా నటుడుగా పర్వాలేదు కానీ ఇంకా కష్టపడాల్సి ఉంది. సినిమా థీమ్ ఒకే అనిపిస్తుంది. అలాగే కొన్ని ట్విస్ట్ లు ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ మైథలాజి టచ్ కొంచెం బాగా అనిపిస్తాయి. కానీ సినిమా తెరకెక్కించే విధానంలో అస్సలు పస లేదు. చాలా బోరింగ్ ట్రీట్మెంట్ తో ఒక అవుట్ డేటెడ్ సినిమా చూస్తున్న ఫీలింగ్ ని ఈ "దేవకీ నందన వాసుదేవ" మిగులుస్తుంది. సో ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకి అంత రుచించదు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com